మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :85 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 22-08-2024 పేజీలు :4 వెల : 2రూ




## జన్వాడా ఫాంహౌజ్ కూల్చివేత...

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. నిన్నటి వరకు కేవలం వార్తలు, సోషల్ మీడియా వరకు మాత్రమే ఉన్న ఈ కూల్చివేతల అంశం.. ఇప్పుడు డైరెక్టుగా కోర్టుకు చేరుకుంది. అందుకు కారణం.. జన్వాడ ఫాంహౌస్. ఈ ఫాంహౌస్.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ది అని.. అది కూడా బఫర్ జోన్‌లో ఉందని దానిపైకి కూడా బుల్డోజర్లు వస్తాయన్న వార్తలు ప్రచారమవటంతో పాటు.. అధికారులు కూడా వెళ్లి హెచ్చరించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కట్ చేస్తే.. జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.ప్రదీప్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. అయితే.. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని హైడ్రాకు కీలక ఆదేశాలు ఇచ్చింది. జీవో 99 ప్రకారమే కూల్చివేతలు చేపట్టాలని సూచించింది. ఫామ్‌హౌజ్ కూల్చివేయకుండా స్టే ఇవ్వాలన్న పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో.. ప్రదీప్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది.

అయితే.. ఈ జన్వాడ ఫాంహౌస్ తనది కాదని.. తన ఫ్రెండ్‌ది అయితే తాను లీజుకు తీసుకున్నట్టు కేటీఆర్ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే.మరోవైపు.. ఈ పిటిషన్‌పై వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. హైడ్రా కూల్చివేతలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉందని.. హైకోర్టు అభిప్రాయపడింది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చేసింది.. అన్ని కూల్చివేతల్లోనూ నిబంధనలు పాటించారా.. అన్న అంశాలపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కాగా.. హైదరాబాద్ నగరం రోజురోజుకు అభివృద్ధి చెందుతోందని.. ఈ క్రమంలో ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికే హైడ్రాను ఏర్పాటు చేసినట్టు వివరించారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చిన తర్వాతే.. అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని.. కొట్టివేయాలని ధర్మాసనాన్ని కోరారు. అయితే.. 2014లో జన్వాడలో ఫాంహౌస్ నిర్మించారని.. దాన్ని 2019లో ప్రదీప్ రెడ్డి దాన్ని కొనుగోలు చేసినట్టు పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో.. పదేళ్ల తర్వాత ఫాంహౌస్‌ను ఎందుకు కూల్చాలనుకుంటున్నారని.. ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నోటిఫై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని.. తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామని ఏఏజీ తెలిపారు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన వివరాలు కూడా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

## నిగ్గదీసి అడుగుదాం..



**నమస్తే హైదరాబాద్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు.. ఆలయాల యాత్రకు సిద్ధమయ్యారు. యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం నుంచి గురువారం (ఆగస్టు 22) యాత్ర ప్రారంభిస్తానని హరీష్ రావు ప్రకటించారు. 'సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థిస్తా. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం ఆలయాలను దర్శించి పూజలు చేయబోతున్నాను' అని హరీశ్ రావు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి యాదాద్రిలో హరీష్ రావు ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం ఆలేరులో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొంటారు.రైతు రుణ మాఫీ విషయంలో కొన్ని రోజులుగా హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు ఆలయాల యాత్ర చేపడతానని హరీష్ రావు ఇంతకుముందే ప్రకటించారు. 'ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహస్వామిని వేడుకుంటాం' అని హరీష్ రావు 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆగస్టు 15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. క్యాబినెట్ సమావేశం అనంతరం రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు. ఆగస్టు 15 నాటికి రూ. 17 వేల కోట్ల రుణమాఫీ చేశామని చెప్పారు' అని హరీష్ రావు పేర్కొన్నారు.

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయండి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాష్ట్రంలో త్వరితగతిన అమలు చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డా. కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల శామ్యూల్ సమావేశమయ్యారు.ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో త్వరితగతిన అమలయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాలని శాసనసభ్యులు, దళిత మేధావులు, సామాజికవేత్తలు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మేధావులు, సామాజికవేత్తలు చేసిన విజ్ఞప్తిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మేధావులు ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ ఖాసీం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, విజయ్ కుమార్ ముంజగళ్ళ, బాపిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి పాపయ్య మాదిగ, గోవింద్ నరేష్‌లు పాల్గొన్నారు.

## హైడ్రా అధికారులు కేటీఆర్ ఫామ్ హౌస్ కూల్చేస్తారు..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్వాడలో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన కారులో సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ కేటీఆర్ ఫామ్ హౌస్ చూసివచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆ సమయంలో కేటీఆర్ భార్య అక్కడ పని చేయిస్తున్నారని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ తప్పకుండా కూలుస్తారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలపై కీలక అప్డేట్..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో మరో ఎన్నికల సంబురం షురూ కానుంది. ఈసారి గ్రామాల్లో ఎన్నికల పండుగ గట్టిగానే జరగనుంది. ఇప్పటికే సర్పంచులు పదవీకాలం పూర్తవగా.. పంచాయతీ ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే పలు సందర్భాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రస్తావించగా.. రైతు రుణమాఫీ పూర్తయిన వెంటనే నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ క్రమంలోనే.. అధికారులు కార్యాచరణ షురూ చేశారు. ఈ నేపథ్యంలో.. బుధావారం రోజున పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాల తయారీ, ప్రచురణపై అధికారులతో చర్చించారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం(ఆగస్టు 21న) షెడ్యూల్ విడుదల చేసింది. అసెంబ్లీ ఓటరు లిస్టుల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాల తయారీ, ప్రచురణ కోసం.. షెడ్యూల్ విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ ఆరో తేదీన

2లో

## నేడు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో నేడు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. కవిత సహా ఇతర నిందితులపై సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్‌పై విచారణ జరగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు జడ్జి కావేరి భవేజా విచారణ జరపనున్నారు. లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో జూన్ 7న సీబీఐ చార్జ్ షీట్ దాఖలు చేసింది. సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్‌ను జూలై 22న రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఇవాళ కవిత సహా ఇతర నిందితులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తీహార్ జైలు అధికారులు కోర్టులో హాజరు పరచనున్నారు.

## నాగార్జునకు షాక్ తప్పదా..!?



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగష్టు 21: పరిసర ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా వింగ్ దూకుడుగా వ్యవహరిస్తోంది. అక్రమ కట్టడాలను గుర్తించి వెంటనే కూల్చివేస్తోంది. గండిపేట పరిధిలోని ఆక్రమణలపై దృష్టి సారించిన హైడ్రా.. అక్కడి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసేస్తోంది. ఈ క్రమంలోనే.. టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తమ్మిడి చెరువులో 3 ఎకరాల 30 గుంటలను ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదు చేశారు పలువురు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌కు జనం కోసం అనే సంస్థ ఫిర్యాదు చేసింది.

# సర్పంచ్ ఎన్నికలపై కీలక అప్డేట్..

వార్డులు, గ్రామ పంచాయతీల వారిగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాలపై ఆయా జిల్లాల్లో మండల అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు తయారు చేసి గ్రామ పంచాయతీల్లో ప్రచురించనున్నారు. ఆ డ్రాఫ్ట్ ఓటరు జాబితాలపై జిల్లా కలెక్టర్లు, మండల అభివృద్ధి అధికారులు సెప్టెంబర్ 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. వారి సూచనలు, సలహాలు స్వీకరించనున్నారు.

## ఐ ఎన్ టి యు సి జాతీయ మహాసభలకు హాజరైన ఆలకుంట్ల బాలకృష్ణ



నాగారం నమస్తే హైదరాబాద్ :(ఆగస్టు 21) న్యూఢిల్లీ లో జరిగిన ఐ ఎన్ టి యు సి జాతీయ మహాసభలకు నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన అనది కాలంలోనే కార్మికుల సమస్యల పరిష్కారనికి కృషి చేసినందుకు గాను ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మురహరి బుద్ధారం చేతుల మీదుగా మొమెంటో అందుకున్నారు. అనంతరం జిల్లాలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని ఐఎన్టీయుసీ జాతీయ మరియు రాష్ట్ర అధ్యక్షులకు వినతి పత్రం అందజేశారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి ధర్మసాగర్ మండల కేంద్రంలో కొలిపాక మల్లికార్జున్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీ.ఆర్.టీ.యు.టీ.ఎస్ కూకట్ పల్లి మండల అధ్యక్షులు గా ఎం.వెంకటేశ్వర రావు




నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి ) : ప్రోగ్రెస్సివ్ రికాగ్నిస్డ్ టీచర్స్ యూనియన్ ( పి ఆర్ టి యు టి ఎస్) తెలంగాణ రాష్ట్ర కూకట్ పల్లి మండల శాఖ నూతన అధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వర రావు , ప్రధాన కార్యదర్శి గా సి విట్టల్ , అసోసియేట్ అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గా పిరవీంద్ర , మహిళాధ్యక్షులుగా బి రాధిక ,కార్యదర్శిగా ఆర్ వీరేందర్ , మహిళా కార్యదర్శిగా ఎస్ లక్ష్మీ ఎన్నికైనారు.

## లింగాల మండలం లో విచ్చల విడిగా బాల్య వివాహాలు పట్టించుకోని అధికారులు.

నమస్తే హైదరాబాద్ : అభం శుభం తెలియని అమాయక బాలికలకు 18 సం,, వయసు నిండక ముందే బాల్య వివాహాలను చేస్తున్నారు. లింగాల మండల పరిధిలోని చెన్నంపల్లి.కొత్తకుంట పల్లి, అప్పయిా పల్లి. శ్రీరంగపుర్, గ్రమలలో బాల్య వివాహాలు జరుగుతున్నాయి. ఎన్నో చట్టాలు. సంభందించిన అధికారులు . మారియూ గ్రమాలలో బాల్య వివాహాల నిర్మూలనా కమిటీలు ఏర్పాటు చేసి నపటికి అట్టి కమిటీలు ఎక్కడ పని చేయటం లేదు. ప్రభుత్వము ప్రత్యేక అధికారులను నియమించి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ అట్టి ప్రభుత్వా శాఖల అధికారులు చూచి చూడనట్లు వేవహరిస్తున్నరు . ఇప్పటికైన జిల్లా ఉన్నత అధికారులు.శ్వందించవల్షిన అవసరము ఎంతైనా ఉన్నది.

## కేఎల్ఆర్ నగర్ కి నూతన పైప్ లైన్ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిదిలో 21-08-2024 రోజు కె ఎల్ ఆర్ నగర్ కాలనీలో 8 లక్షల రూపాయలతో నూతన వాటర్ పైప్ లైన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులోని కె ఎల్ ఆర్ నగర్ ప్రాంత ప్రజలకు మిషన్ భగీరథ పైప్ లైన్ లేక ఇక్కడ ప్రజలకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. స్థానిక కౌన్సిలర్ మరియు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఇక్కడ నూతనంగా పైప్ లైన్ వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్



ఆలీ , మరియు వార్డు కౌన్సిలర్ కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డితో పర్యవేక్షించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బీజేపీ తోనే సమగ్ర అభివృద్ధి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ :బీజేపీ తోనే సమగ్ర అభివృద్ధి అని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి,గోపనపల్లి తాండ కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునియప్ప, శంకర్, రాజు, మనస్, కరుణాకర్, విఠల్ లు బుధవారం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారికి కార్పొరేటర్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కునే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్, మన్నే రమేష్, రాజు ,గోపాల్ ప్రభాకర్, సురేష్, రాజు, నగేష్ ,వెంకట్, మని, శ్రీకాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపుడెక్క తొలగింపు పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : చెరువులో పెరిగిన గుర్రపు డెక్క తొలిగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారాం చెరువు,మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు లలో సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డీసీ రజినీకాంత్ రెడ్డి,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గంగారాం చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు తుది దశలో చేరుకున్నాయని తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. దోమల నివారణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలిగింపు పనులను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చెరువులోకి మురుగునీరు చేరకుండా పటిష్టమైన చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చెరువును సుందరీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని,ఏఈ పావని, ఎస్ఈ శంకర్ నాయక్,ఈ కెవిఎస్ రాజు, డీఈ లు శిరీష, దుర్గ ప్రసాద్,స్రవంతి, ఏఈ సంతోష్ రెడ్డి , ఏఎంఓహెచ్ రవి కుమార్ , స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి , సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను,భవానిపురం కాలనీ నాల, కేవిఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీ ,అపర్ణ లింక్ రోడ్డు నిర్మాణం పనులను శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డీసీ రజనీకాంత్ రెడ్డి, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి బుధవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో సమస్య తీరనున్నట్లు చెప్పారు. ఎలక్ట్రికల్ స్తంభాలు స్థాన భ్రంశం త్వరితగతిన చేపట్టాలని ఎలక్ట్రికల్ అధికారులకు ఆదేశించారు. రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో



ఎక్కడ రాజీ పడకూడదని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. రోడ్డు విస్తరణ పనులపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ప్లై ఓవర్ లు, రోడ్లు, లింక్ రోడ్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ విప్ గాంధీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎస్ ఈ శంకర్ నాయక్,ఈఈ,కె వి ఎస్ రాజు, డీఈలు శిరీష, దుర్గ ప్రసాద్, స్రవంతి, ఏఈ సంతోష్ రెడ్డి , ఏ ఏం ఓహెచ్ రవి కుమార్ , స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి , సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీ ఎం జె ఎఫ్ ప్రధమ మహాసభకు బయలుదేరిన జర్నలిస్టులు



నాగారం నమస్తే హైదరాబాద్:(ఆగస్టు 21) హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే టి ఎం జె ఎఫ్ ప్రధమ మహాసభ కు నాగారం మండల జర్నలిస్టులు బుదవారం తరలివెల్లారు. ఈ సందర్భంగా టీఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు డి. వీర లక్ష్మణ రాజు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంజేఎఫ్ మండల నాయకులు దేవరకొండ నవీన్,తడక మల్ల నాగమల్లు,సుంకరి లింగయ్య,గుండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంధానకర్తగా గవర్నర్ విధులు.

- నరేంద్ర మోడీ నాయకత్వాంలో గవర్నర్లకు గుర్తింపు
- త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 21 :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి అనుసంధాన కర్తగా పనిచేయడమే గవర్నర్ బాధ్యత. అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరు కాగా నియోజకవర్గ జిల్లాపరంగా వివిధ కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 40 సంవత్సరాలకు పైగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర జాతీయ నాయకుల వరకు ఎదిగానని తెలిపారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినట్లు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వన ప్రస్తుతం త్రిపుర గవర్నర్గా పనిచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. త్రిపురలో 60 శాతం పైగా అడవులు ఉంటాయని గ్రీన్ ఏరియా కనబడుతున్నాయి అన్నారు .32 శాతం ట్రావెల్స్ ఉంటారని ప్రత్యేకంగా వారికి పాఠశాలలు ట్రైబల్స్ ఎక్కువ ఉ ద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. మూడు వైపులా బంగ్లాదేశ్ ఉంటుందని, ఎల్లవేళలా వారికి మనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయకర్తగా ఉంటూ అధికారులతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు రాష్ట్రాల సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందని అన్నారు ఈ ప్రాంత వాసి కాబట్టి ఈ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా గవర్నర్ హోదాలో వచ్చానని చాలా సంతోషంగా ఉందని మీరందరూ చూపెట్టిన ప్రేమ అనురాగాలు జీవితాంతం మర్చిపోలేని అన్నారు ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు కడియం రామచంద్రయ్య రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా జిల్లా నాయకులు కాపు రవి మండల అధ్యక్షులు గాజుల మహేందర్ వివిధ సంఘాల నాయకులు, జర్నలిస్టులు ఓరిగంటి సత్యనారాయణ పాలవరపు సంతోషి లక్ష్మారెడ్డి బండారు దయాకర్ తదితరులు పాల్గొన్నారు..

# ఏ ఎన్ ఎం నాగమణి కి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్



ఘట్కేసర్ ఆగస్టు 21 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్,పోచారం మున్సిపల్ పరిధిలో ని అన్నోజిగూడ పల్లె దావకాన లో ఏఎన్ఎం కీ.శే. నాగమణి సంతాప సభలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు, అనంతరం బిస్కెట్లు అరటి పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఏఎన్ఎం నగమణి అకాల మరణం పట్ల సంతాపం తెలుపుతున్నామని కరోనా సమయం లో వారి సేవలు మరువలేనివి అని పోచారం మున్సిపల్ ప్రజలందరి తరుపున అశ్రు నివాళి అర్పిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, డా.అనిత నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ , శంకర్ రెడ్డి, రాదరాం యాదగిరి, శంకర్ గౌడ్, కె ఎం రెడ్డి,జితేందర్ నాయక్,రాజేశ్వర్ రెడ్డి, వైద్య సిబ్బంది శ్రీనివాస్,మాలతీ, మంగమ్మ,పద్మ,మాధవి, నళినీ,రజినీ, సబితా,చిన్నారుల తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మాయిలను ప్రేమగా పెంచాలి, అబ్బాయిలను బాధ్యతగా పెంచాలి - డీసీపీ షేక్ సలీమా




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి సోమిడి కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. షేక్ సలీమా %ఖ్రూ% వరంగల్ సెంట్రల్ జోన్ %ణజ్రూ% ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు తన విలువైన మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించి, ఆడపిల్లలను ప్రేమగా పెంచాలని, అబ్బాయిలను బాధ్యతగా పెంచాలని, బాలికలు తమ భద్రతను చూసుకోవాలని, తెలంగాణ పోలీసు శాఖ, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని భద్రతా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా షీ టీమ్స్, అబ్బాయిలు డ్రగ్స్, మద్యపానం, ధూమపానం మరియు ఈ రోజుల్లో ముఖ్యంగా సోషల్ మీడియాకు బానిసలు కావద్దని ఆమె కోరారు. ప్రస్తుతం బాలురు బాధ్యతారాహిత్యమైన డ్రైవింగ్తో తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని.. సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనలు, మహిళల గోప్యత, లైంగిక వేధింపులు మొదలైన అనేక కేసులను చూస్తున్నందున అబ్బాయిలు మరియు అమ్మాయిలు సోషల్ మీడియాకు బానిసలు కావద్దని ఆమె కోరారు. ఉపాధ్యాయులతో పాటు వారి పిల్లల సంక్షేమానికి కూడా సమానంగా బాధ్యత వహిస్తారు. ఈ సందర్భంగా చైర్మన్ తాళ్ల మల్లేశం క్యాంపస్లో ఉన్నత ప్రమాణాలు మరియు క్రమశిక్షణను కొనసాగించాలని తల్లిదండ్రులను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ-చైతన్య, డాక్టర్ తాళ్ల వరుణ్, ప్రిన్సిపాల్ ఆర్ వేలు, పరిశ్రమల నిపుణుడు వినయ్ కుమార్, ఎస్హెచ్ఓ మడికొండ కిషన్, డాక్టర్ విజయలక్ష్మి, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, అహ్మద్, తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలి- మాజీ ఎంపిటిసి మేకల నర్సింగరావు



ఘట్కేసర్ ఆగస్టు 21 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఉమ్మడి ఘట్కేసర్ మండలం లోని మాల సంఘాల నాయకులు దేశవ్యాప్త బంధు పిలుపుకు మేరకు ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సుప్రీంకోర్టు వెంటనే ఎస్సీ వర్గీకరణ పై పునరాలోచించి రద్దు చేయాలని ఘట్కేసర్ లో మేడ్చల్ జిల్లా మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్ పడిగం ఆంజనేయులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు ఘట్కేసర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం భారత్ బంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని దుకాణాలను ప్రభుత్వ పాఠశాలలను సైతం మూసి వేయించారు, దీంతో భారత్ బంద్ విజయవంతమైంది. ఈ భారత్ బంద్ కార్యక్రమంలో గుమ్మడి మురళీ మోహన్, ఎజ్జల రవి, గనుమల్ల మల్లేష్, పడిగం ప్రవీణ్, తాల్క రాములు, కేతం రమేష్, బద్దం నాగరాజు, బద్ధం శంకర్, గణేష్, ఎడ్ల గణేష్, మంతూర్ గోపి, హరికృష్ణ, గడ్డం శీను, గడ్డం అశోక్, నాగిళ్ల నరసింహారావు, మాల సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

# అన్యాయం జరిగిన మహిళ కార్మికురాలికి నష్టపరిహారం ఇప్పించిన కార్మిక నాయకుడు రవిసింగ్

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...




కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని రాయదుర్గలో "అరబిందో ఇన్ఫ్రా స్ట్రోక్చర్ ప్రైవేట్ లిమిటెడ్" భవన నిర్మాణ సంస్థలో కార్మికురాలు కాంతమ్మ గత కొన్ని సంవత్సరాలుగా హౌస్ కీపింగ్ గ కాంట్రాక్టర్ శేఖర్ దగ్గర పని చేస్తున్నారు.పని చేస్తుండగా కార్మికురాలు కాంతమ్మకు ఎడమ కాలు ప్యాక్చర్ కావడంతో హాస్పటల్లో చికిత్స చేయించి ఆ తర్వాత నీ ఏజ్ అయిపోయింది నువ్వు ఈ సంస్థలోకి రావద్దు అని కాంట్రాక్టర్ అన్నాడు,కార్మికురాలకు రావలసిన వైద్య ఖర్చులు మరియు బెనిఫిట్స్ ఇవన్నీ ఇవ్వకుండా కాంట్రాక్టర్ పంపించేశాడు ఎవరికి చెప్పినా నన్నేం చేయరు అని కార్మికురాలని నిర్లక్ష్యంగ చేస్తూ మాట్లాడాడు.. కాంతమ్మ అనే కార్మికురాలికి రావలసిన బెనిఫిట్స్ అదే విధంగా హాస్పిటల్ ఖర్చులు అవి ఏవి ఇవ్వకుండా, పంపించేసారు, కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి బంధువుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికురాలు కాంతమ్మకు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "అరబిందో ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ" దగ్గరికి వెళ్లి కాంట్రాక్టర్ శేఖర్ మరియు సంస్థ యజమాన్యంతో మాట్లాడి కార్మికురాలికి రావలసిన వైద్య ఖర్చులు మరియు బెనిఫిట్స్ గురించి పలుమార్లు చర్చించి, కార్మికురాలికి కాంతమ్మకు కి రావాల్సిన మొత్తం హాస్పిటల్ ఖర్చులతో సహా 40,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికురాలు కాంతమ్మ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు అత్యధిక ఆదాయం

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్



నమస్తే హైదరాబాద్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ సేవల ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా ఆదాయం పొంది మొదటి స్థానంలో నిలిచిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో డిపో మేనేజర్ పవన్ మీడియాతో పేర్కొన్నారు. గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ డీపోలో 75 బస్సులు నడవగా, అందులో 47 ఆర్టీసీ సంస్థ బస్సులు మిగతా 28 ప్రైవేట్ బస్సులు ఉన్నాయని, వీటి ద్వారా వివిధ రూట్లలో బస్సులు నడుస్తాయని ఆయన తెలిపారు. ప్రతిరోజు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో బస్సుల ద్వారా 36వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటే రాఖీ పండుగ సందర్భంగా సుమారు 62 వేల మంది ప్రయాణికులు ప్రయాణించడం జరిగిందని అత్యధికంగా డిపో నుండి జేబీఎస్ రోడ్ లో బస్సులను నడపగా మహాలక్ష్మి పథకం ద్వారా 14.26 లక్షల రూపాయలు, నగదు రూపంలో 8,02 లక్షల రూపాయలు రావడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25లక్షల 92 వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మొదటి స్థానంలో ఉండగా హుజురాబాద్ రెండో స్థానం దుబ్బాక మూడో స్థానంలో ఉన్నట్లు ఆయన తెలిపారు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ప్రారంభం అయినప్పటి నుండి మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున డిపోకు ఆదాయం రావడం పట్ల కార్మికుల కృషికి డిపో మేనేజర్ పవన్ అభినందించి సీట్లు పంచి సంబరాలు నిర్వహించారు.

# హెూటల్స్ వివిధ రకాల పనులను చేస్తున్న బాలలను విముక్తి కల్పించండి

నమస్తే హైదరాబాద్ : నాగర్ కర్నూల్ జిల్లాలోని లింగాల మండల కేంద్రము లో హెూటల్స్, కిరాణా షాప్స్ ,బైక్ మెకానిక్స్ ,ట్రాక్టర్ మెకానిక్స్. పశు వుల కాపరి, బర్రెల కాపరిగా, 18 సంవత్సరాల లోపు బాలలు పరులు చేస్తున్నప్పటికీ కూడా లేబర్ అధికారులు , బాలలకు సంబంధించిన అధికారులు వారికి విముక్తి కల్పించవలసిన అవసరం ఉన్నది. కనుక జిల్లా అధికారులు. లేబర్ అధికారులు. చొరవ తీసుకొని వారిని విముక్తి కల్పించి వారి యొక్క బంగారు భవిష్యత్తులో తీర్చిదిద్దాలని . వివిధ గ్రామాల ప్రజలు విద్యావేత్తలు కోరుతున్నారు.

